మానవాతీతులు :

# నెత్తిమీది దేవతలు

రచన :
'తీతువు'

అంకితం
'వారికే'

"దయ చేయండి! దయ చేయండి!"

"ఆఁ! అంతా కులాసాగా ఉన్నట్టే కదూ?"

"ఏదో తమ దయవల్ల ఇంతవరకూ-"

"ఏమిటోయ్ బావా! ఇంత వినయం ఎక్కడ నేర్చుకున్నావు? ఎప్పటినుంచి?"

"అమ్మ పొద్దున్నే చెప్పిందండి-"

"ఏమనేమిటి-?"

"తమరిలా విచ్చేస్తారనీ, ఇదివరకులా కాకుండా పొగరుబోతు తనం మాని, పూజ్యభావంతో సత్కరించాలనీ-"

"చెప్పావు కావూ!"

"మనవి చేసుకుంటున్నాను గదండీ! మీ యెదురుగా శ్వేతకాష్టాల్ని తగలెయ్య వద్దనీ-"

"భేష్! దానికేం గాని, ఏరీ అత్తగారు—"

"అయ్యో! ఇప్పుడిప్పుడే శ్రావణ మంగళ వారం కదండీ, అక్కతో అలా వెళ్ళింది. నాన్న కూడా వచ్చే వేళయింది లెండి."

"బాగానే ఉంది, నే వచ్చేసరికి-"

"అయ్యో ఏదో క్షమించాలి మరి, నాకూ కుర్రతనం—చూశారా, మరచిపోయాను. అరే బసవడూ! భావగారు వచ్చారు, వెధవా! హోటల్నుంచి కాఫీ అవీ తగలెయ్యాలని తెలీదు! క్షమించండి, ఈ కుర్రకుంక ఉన్నాడే-"

"నా కోసమేనా ఆ తగలేయించడం?"

"ఎంత మాట! వీణ్ణి కొప్పడే పద్ధతే అంత లెండి-లేవండి కాళ్లు కడుక్కోండి."

"కాళ్లకేం కాని, కాసిని మంచినీళ్లు ఇవ్వవోయ్!"



జెమినీవారి "కన్నమ్మ"లో ఒకదృశ్యములో

పత్రిక • 18, నవంబరు, 1945 • 3 అణాలు • ANANDAVANI TELUGU WEEKLY

# ఆనందవాణి



"నా బుద్ధి బుగ్గయినట్టే ఉంది సుమండీ! అక్కడికే చెప్పింది సుమండీ మా అమ్మ-మీరు రావడంతోనే కుశలప్రశ్నల పూలవాన కురిపించి, తగుపరి అర్ఘ్యపాద్యాదులు, ఆసనం అన్నీ సమర్పించి ఆ మీదట-అహాఁ మొదట్లే అర్ఘ్యపాద్యాదులు, తరువాత పూలవాన అనుకుంటా-"

"పూలవానలకేం కాని, కాసిని మంచినీళ్ళు తెప్పించు మొదట-"

"ఎవరో ఎందుకు, నేనే తెస్తా కాని, తరువాత, మీరు మా అమ్మవాళ్ళ ఇంట్లో లేకపోతే, హోటలునుంచైనా కాఫీ వగైరాలు నన్ను అఘోరించమంది; అయ్యో నా తెలివి! ఆరే బసివిగా! హోటలుకు వెళ్ళినట్టున్నాడు. మనకు కొత్త లేమన్నా తగులడ్డాయా? డబ్బయినా తీసుకెళ్ళాలా? మీకు ఆలస్యమవుతోంది కూడానూ-రానీయండి వెధవని చీల్చేస్తాను!"

"ఇదిగో కాసిని మంచినీళ్ళు తెప్పించావు కాదు కదా!"

"నేనే తీసికొని వస్తా కాని, అన్నట్టు తెప్పించమంటే జ్ఞాపకం వచ్చింది. 'ఒకవేళ బసవడుచేత తెప్పించావు రోయ్! జాగ్రత్త, ఆనీరు వారు తాగ'రనికూడా చెప్పింది, లేకపోతే అంత పనీ జరిగేదే సుమండీ!"




"సరే కాని, నా గొంతుక పిడచకట్టుకు పోతూంది. మీ అమ్మతోబాటు అదీ తగులడాలి! వెధవ్వి, కావలిస్తే ఓబస్తాడు సెనగలు తోలించక పోయానూ, అంత సెనగలే కావలిస్తే!"

"ఎంత మాట సెలవిచ్చారు. అసలు మా అక్కయ్య మాలాన్నే కదూ అమ్మకూడా శ్రావణమాసపు ముచ్చట్లకు బయలుదేరింది. మీకు తెలీదులా వుంది కాని, మీ సంగతీ, అక్క సంగతీ, మా అమ్మ ఊరికే పేరంటానికి వెళ్ళిన ప్రతీ వాళ్ళింట్లోనూ, అధమం ఒక అరగంటైనా చెప్పక ఊరుకోలేదు సుమండీ! మీరంటే ఎంత గౌరవమనుకున్నారు! మీ పొలాన్ని గురించి, పంటల్ని గురించీ,-"

"ఓయ్ మహానుభావా! మీ ఊరు ప్రయాణంతో ఈ శ్రావణమాసంలో కూడా నాకు శోష వచ్చినంత పనైంది. కాస్త-"

"అయ్యో! చెప్పారు కారే! మజ్జిగ అయినా తీసికొని వచ్చేవాణ్ణి-"

"మజ్జిగ సంగతి దేవుడెరుగు కాసిని మంచినీళ్ళయినా మొహాన్న పొయ్యవయ్యా!"

"తొందరపడితే ఎలా చెప్పండి! మీకు కాస్త లోపం జరుగుతే, మా అమ్మ నావొళ్లు వొలిచి ఎండవెయ్యదూ?"

"నాయన్నాయన! నీకు పుణ్యముంటుంది! యీ ప్రాణాన్ని కాస్త నిలబెడుదూ!"

"........"

"........"

'అయ్యో, ఖర్మం! మజ్జిగ ఎక్కడుందో కనుపించటం లేదండీ! ఎంత పొరపాటు వచ్చిందో చూశారా?"

"పొరపాటేమిటి? గొంతుక పిడచకట్టుకు పోతోంది!"

"మా ఇంటికి వచ్చి, యీ శ్రావణ మాసంలో మీకు ఇలా శోష వచ్చిందంటే, ఎంత అగౌర

వం, అప్రతిష్టా? ఇహ, ఈ సావాళ్ళు నాది కాదు!''

"కాసిని మంచినీళ్లైనా ఇవ్వవయ్యా!''

"ఎలాగండీ? మీరు భావగారైరి, మా బోంట్లు పిల్లనిచ్చుకున్నవాళ్ళం మీకు మంచినీళ్ళిస్తే తీరా అప్రతిష్టల పాలైపోమూ? అమ్మ రాగానే కుండలో మీగడతోటి పెరుగు త్రాగుదురు గాని లెండి!''

"ఈలోగా నన్ను చంపెయ్యాలనే నీ ఉద్దేశ్యం?''

"అలా సెలవిస్తే ఎలా చెప్పండి! భావగారంటే మానవాతీతుడనీ, నెత్తిమీద దేవత అనీ, ఇప్పుడిప్పుడే కదండీ, మా అమ్మ నాతో చెపుతా?''

"లేదోయ్ బాబూ! నన్నైనా లోపలికి వెళ్ళి తెచ్చుకోనియ్యి!''

"అబ్బే అలా వీల్లేదండి! ఎంత అగౌరవం-''

"అఘోరించినట్టే ఉంది! బాబూ నేను కూడా నీలాటి వాడి నే-మనిషి నే-విను నాయనా, లోపలికి వెళ్ళనియ్యి!''

"నిజంగా''

"యదార్థంగానే నయ్యా!''

"ఓస్ నువ్వుకూడా నాలాటి మనిషివే! పోతే వంటింట్లోకి వెళ్ళి కాసిని నీళ్లు త్రాగు. మజ్జిగా కుండలో మజ్జిగ తక్కువౌతే మాత్రం మాట దక్కదు!''

"బ్రతికించావు!''

"అమ్మతో కూడా 'చెప్పాలి సుమీ నువ్వు మా నెత్తిమీది దేవతవు కావని!—అన్నట్టు నేనొక ఏనుగుమార్కు శ్వేతకష్టాన్ని తగలెయ్యాలి-వచ్చేటప్పుడు అక్కడే ఉంటుంది, ఓ అగ్గిపెట్టో, పాలకుండక్రింది నిప్పురవ్వోపట్రా వచ్చేటప్పుడు!''


బిడ్డ ఆహారం తిననప్పుడు



తన జీర్ణకోశం సరిగా లేదని, తనకు కావలసింది గ్రైప్ సిరప్ ఐ.టి. ఎల్ అని పాపాయ ఏడుపు ద్వారా మిమ్మల్ని హెచ్చరిస్తున్నాడన్న మాట. వాయువును హరించే వుత్తమ గుణాలు దానిలో వున్న-అది బిడ్డలకు దంతములు ఏర్పడే సమయంలో కలిగే అజీర్ణతను, వాంతులు, అతిసారము సహా నివృత్తి చేస్తుంది. బిడ్డ ఆరోగ్యం సరిగా లేనపుడు గ్రైప్ సిరప్ నే ఇవ్వండి.

గ్రైప్ సిరప్ నే అతనికి ఇవ్వండి

I·T·L

మైసూరు గవర్నమెంటువారి ఉత్పత్తి.